GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 243 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 01-03-2025 | పేజీలు : 3

## సాదాసీదాగా ఏంట్రీ

**-వచ్చి రావడంలోనే తన మార్క్**

**-కాంగ్రెస్ఇన్‌చార్జ్‌మీనాక్షి నటరాజన్**



**టి మీడియా, ఫిబ్రవరి 28,హైదరాబాద్ బ్యూరో:** దప్పుచప్పుళ్లు లేవు.. దండలు, సన్మానాలు లేవు, స్పెషల్ ఫ్లయిట్ లేదు.. కన్వాయ్, సెక్యూరిటీ లేదు.. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయ్యారు. ఆమె పేరే మీనాక్షి నటరాజన్. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్. వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు.టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం కోసం హైదరాబాద్‌కు మీనాక్షి నటరాజన్ వచ్చారు. దిల్‌కుశ్ గెస్ట్‌హౌస్‌లో మీనాక్షి నటరాజన్‌ను కలుసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ వెంట పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉన్నారు. అయితే ఈ భేటీకి అద్దంకి దయాకర్‌ను తన వెంట తీసుకెళ్లారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.కాగా, తమ పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవని మీనాక్షి నటరాజన్ చెప్పారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయనీ, అందరి అభిప్రాయాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అటు మీనాక్షి రాకపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. ప్రభుత్వాన్ని, పార్టీని మీనాక్షి నటరాజన్ సమన్వయం చేస్తారని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. పార్టీలో ఇప్పటి వరకూ జరిగిన వాటి గురించి మర్చిపోండి. ఇకపై మీనాక్షి ఆధ్వర్యంలో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ బాగా పనిచేస్తారనే నమ్మకం ఉందని జగ్గారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్






- **అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల**
- **రెవెన్యూ వ్యయం 251162 కోట్లు**

**టీ మీడియా,ఫిబ్రవరి 28,అమరావతి** :2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల అసెంబ్లీ లో ప్రవేశపెట్టారు. నిర్ణయించిన ముహూర్తం ప్రకారం 10.08 గంటలకు మంత్రి బడ్జెట్ ప్రసంగంమొదలు పెట్టారు. ప్రభుత్వం ఏర్పడ్డాక కూటమి సర్కార్ తొలిసారి పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 322359 కోట్లతో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి 3 లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో 3 లక్షల కోట్లు దాటింది. రెవెన్యూ వ్యయం 251162 కోట్లు కాగా రెవెన్యూ లోటు 33185 కోట్లు ఉంది. ద్రవ్య లోటు 79926 కోట్లు ఉంది. మూల ధన వ్యయం 40635 కోట్లు గా ఉంది.బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కీలక కామెంట్లు చేసారు. గత ప్రభుత్వ తప్పిదాలను, నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. వైసీపీ ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వాన్ని హిరోషిమాపై అణుదాడితో పోల్చారు. తమ పిల్లల భవిష్యత్ కోసం 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని వెల్లడించారు. చంద్రబాబు తొలిసారి సీఎం అయినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవో ఇప్పుడూ అంతకు మించిన స్థాయిలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అప్పులు చేయడమే తప్ప అప్పులు తీర్చడాన్ని మరిచిన గత ప్రభుత్వ తప్పుడు విధానాలను సరి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో కాంట్రాక్టర్లే రాష్ట్ర ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరపకపోవడంతో అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు గత ప్రభుత్వంలో ముందుకు రాలేదన్నారు.

### బడ్జెట్‌లో కేటాయింపులు

రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,51,162 కోట్లు,మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు,రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు,ద్రవ్యలోటు రూ.79,926 కోట్లు,వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు,పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు,ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు,ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు,బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు,అల్పసంఖ్యాక వర్గాల కోసంరూ.5,434కోట్లు,మహిళాశిశుసంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు,నైపుణ్యాభివృద్ధిశిక్షణశాఖకురూ.1,228కోట్లు,పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు,ఉన్నత విద్యాశాఖకు రూ.2,506 కోట్లు,వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు,పంచాయతీరాజ్ శాఖకు రూ.18,847 కోట్లు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు,గృహనిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లుజలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు,పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు,ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు,ఆర్అండ్‌బీకి రూ.8,785 కోట్లు,యువజన పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు,గృహ మంత్రిత్వశాఖకు రూ.8,570 కోట్లు,తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు,మద్యం, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు.అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లుపోలవరం కోసం రూ.6,705 కోట్లుజల్‌జీవన్ మిషన్ కోసంరూ.2800 కోట్లుతల్లికివందనం కోసం రూ.9,407 కోట్లు.

# మామునూరు ఎయిర్‌పోర్టు

- **అభివృద్ధికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్**
- **త్వరగా పనులు చేపట్టాలని అదేశాలు**

**టీ మీడియా, ఫిబ్రవరి 28,ఢిల్లీ బ్యూరో :** వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్?పోర్ట్? అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. శంషాబాద్ ఎయిర్?పోర్ట్? నుంచి 150 కి.మీ పరిధిలో మరో ఎయిర్?పోర్ట్? ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపింది. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో మామునూరు ఎయిర్?పోర్ట్? పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని కేంద్రమంత్రి ఆదేశించారు.ఎయిర్?పోర్ట్? విస్తరణ కో స ం



భూసేకరణ చేసిన తర్వాత రూపొందించిన కొత్త మ్యాప్?ఎయిర్?పోర్ట్? విస్తరణ కోసం భూసేకరణ చేసిన తర్వాత రూపొందించిన కొత్త మ్యాప్? ఇక ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం! : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతమవుతాని ఆయన అన్నారు. ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.భారత్, చైనా యుద్ధ టైంలో కీలక సేవలు : మామునూరు ఎయిర్‌పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్టు కట్టడానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది.ఇప్పటికే ఎయిర్‌పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్‌వే విస్తరణ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), టెర్మినల్ బిల్డింగ్, నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వివరించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ టైంలో కీలక సేవలు అందించాయి. సుమారు 32 సంవత్సరాల కిందట మూతపడిన మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న మామునూరు ఎయిర్‌పోర్ట్ నుంచి మళ్లీ విమానం ఎగరనుంది.

## రాహుల్ గాంధీ ప్రధానమంత్రి లక్ష్యం

**- ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవద్దు**

**-సీఎం రేవంత్ రెడ్డి**



**టి మీడియా, ఫిబ్రవరి 28,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలో కాంగ్రెస్ సక్సెస్ స్టోరీ అంతా ఇంకా కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనం విశ్రమించొద్దు అని కాంగ్రెస్? పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దని చెప్పిన రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ప్రధాని అయితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన అనే అతి పెద్ద కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు.దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ అని వెల్లడించారు. 20 సంవత్సారాలుగా ఆగిపోయిన కాస్మోటిక్ చార్జిలను కాంగ్రెస్ పెంచిందని, కాంగ్రెస్‌కు తక్కువ ఎక్కువ అనే తారతమ్యాలు లేవని తెలిపారు.

**అసెంబ్లీ వారీగా ఫీడ్ బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం :** నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పని చేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం కృషి చేసిన వారికే సముచిత స్థానం ఇస్తున్నామని, మండలం వారీగా, అసెంబ్లీ వారీగా ఫీడ్ బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఇస్తాం : ప్రస్తుతానికి రెండు సంవత్సరాల వరకూ ఛైర్మన్ పదవులు ఇచ్చామని, ఎవరూ నిరుత్సాహానికి గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. మార్చి 10 కల్లా జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నివేదిన ఇవ్వాలని అన్నారు. అనుభవజ్ఞులైన ఇద్దరిని రాజ్యసభకు కాంగ్రెస్ నామినేట్ చేసిందని, పార్టీ కార్యకర్తల కోసం కొట్లాడిన ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ చేసే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు బహిరంగంగా తెలియజేయండని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సక్సెస్ స్టోరీ అంతా ఇంతా కాదని వెల్లడించారు.

## నిధులు మంజూరు కిషన్‌రెడ్డి నైతిక బాధ్యత

**-సీఎం రేవంత్ లేఖ**



**టి మీడియా, ఫిబ్రవరి 28,హైదరాబాద్ బ్యూరో:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాశారు. రాష్ట్రానికి నిధులు మంజూరు చేయించడం కిషన్‌రెడ్డి నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా ఉండగానే చెన్నై, బెంగళూరు మెట్రో విస్తరణకు ఆమోదం లభించిందని అన్నారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపై తాను పలుమార్లు విజ్ఞప్తి చేసినా పురోగతి లేదని తెలిపారు. సబర్మతి, గంగా పునరుజ్జీవనంపై కిషన్‌రెడ్డి పలుమార్లు ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. కానీ మూసీపై కిషన్‌రెడ్డి ఎందుకు విషం చిమ్ముతున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రాజెక్టుల అంశంలో కిషన్‌రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.ప్రాజెక్టులపై మాట్లాడితే మమ్మల్ని అడిగి ఇచ్చారా అంటూ విమర్శిస్తున్నారని సీఎం లేఖలో వెల్లడించారు. తనది అవగాహనా రాహిత్యమని కిషన్‌రెడ్డి అనడం తీవ్ర అభ్యంతరకరంగా ఉందన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న ఆయన తెలంగాణ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడి చేయడం సమంజసం కాదని హితవు పలికారు. ఇకనైనా రాష్ట్ర ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేస్తున్నానంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి రాసిన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## వ్యవసాయానికి రూ.48,341.14 కోట్లు

**-అసెంబ్లీలో అచ్చెన్నాయుడువ్యవసాయ బడ్జెట్**



**టీ మీడియా,ఫిబ్రవరి 28,అమరావతి:** దేశం, రాష్ట్రం అభివృద్ధికి దోహదపడేది వ్యవసాయం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో భాగంగా వ్యవసాయ బడ్జెట్‌ను ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రైతులకు మనసారా నమస్కరిస్తూ వ్యవసాయ బడ్జెట్‌ను సభ ముందుంచారు. ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి అచ్చెన్న అన్నారు. రైతులను స్థితిమంతులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అచ్చెన్న తెలిపారు. వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు 22.86 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం భూసార పరీక్షలను పూర్తిగా విస్మరించిందని కానీ ప్రభుత్వం 2024-25లో రూ.13.09 కోట్లతో 4.30 లక్షల భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందించామని వెల్లడించారు. అలానే 2025-26లో 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు రైతులకు అందించేందుకు లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. 2025-26లో 41.38 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల సరఫరాకు చర్యల తీసుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్న తెలిపారు.

## మృతదేహాలు లభించాయనేది అవాస్తవం

**-నాగర్‌కర్నూల్ కలెక్టర్**



**టీ మీడియా,ఫిబ్రవరి28, నాగర్?కర్నూల్:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం (ఎస్ఎల్‌బీసీ)లో చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సహాయక చర్యల్లో కీలక పురోగతి కనిపించింది. ఎస్?ఎల్?బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారి ఆచూకీని గుర్తించేందుకు అధికారులు పలు విధాలా గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ టెక్నాలజీ ద్వారా సొరంగం స్కానింగ్ చేస్తుండగా 5 చోట్ల మెత్తని భాగాలు ఉన్నట్లు స్కానింగ్‌లో గుర్తించారు. టీబీఎం ముందు భాగం, దెబ్బతిన్న భాగంలో 5 మెత్తని భాగాలను గుర్తించారు. దీంతో చిక్కుకుపోయిన వారు అక్కడే ఉన్నట్లుగా సహాయక సిబ్బంది అనుకుంటున్నారు.మరోవైపు, ఆ మెత్తని భాగాలు మానవ దేహాలు కావచ్చు, కాకపోవచ్చని అధికారులు అంటున్నారు. మెత్తని భాగాలు ఉన్న చోట తవ్వకాలు అధికారులు జరపనున్నారు. తవ్విన తరువాత మానవ దేహాలా కాదా అనేది స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అలాగే, ఈ ఘటనలో గల్లంతైన వారి పరిస్థితిపై కాసేపట్లో అధికారిక సమాచారం వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.ఏదైనా సమాచారం ఉంటే మేము వెల్లడిస్తాం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మృతదేహాలు లభించాయనేది అవాస్తవన్న నాగర్ కర్నూల్ కలెక్టర్ సంతోష్ తప్పుడు వార్తలు ఎవరూ నమ్మొద్దని తెలిపారు. గల్లంతైనవారి కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఏదైనా సమాచారం ఉంటే తాము వెల్లడిస్తామని అన్నారు.

# సంక్షేమ సంఘానికి నా మద్దతు ఉంటుంది

## -బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**టీ మీడియా, ఫిబ్రవరి 28,మేడ్చల్:**కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 126 - జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ - బి "సృజన వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మైసమ్మ నగర్ - బి నూతన సంక్షేమ సంఘం సభ్యులకు నా అభినందనలు. కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘం ఎంతో కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ ప్రెసిడెంట్ రుద్ర అశోక్, జగద్గిరి గుట్ట వేంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, నాయకులు మెట్ల శ్రీను, ప్రెసిడెంట్ బసప్ప గుప్త, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యక్షులు రాములు, మాజీ కోశాధికారి సంతోష్, బస్తీ వాసులు పాపిరెడ్డి, హన్మంతు, నాగార్జున, ప్రేమ్ సాయి, చింటు, శ్రీనివాస్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన కనకం కుటుంబం



**టీ మీడియా,ఫిబ్రవరి 28,గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా,ధర్మారం మండలం,కానిపర్తి నర్సింగాపూర్ గ్రామంలో చాలా కష్టాల్లో ఉన్నటువంటి కనకం రాజేందర్ తల్లిదండ్రులు పిల్లలు వారి యొక్క కుటుంబానికి కనకం కుటుంబం సంక్షేమ సంఘం నుండి 5000,రూపాయల ఆర్థిక సాయం శుక్రవారం కనకం కుటుంబం సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కనకం రమణయ్య చేతుల మీదుగా కనకం రాజేందర్ కుటుంబానికి అందజేయడం జరిగింది.రాజేందర్ యొక్క తల్లిదండ్రులు తీవ్ర మోకాళ్ల నొప్పులతో ఆరోగ్యం బాగాలేక అవస్థ పడుతున్నారు.రాజేందర్ యొక్క ఇద్దరు కుమారులు తల్లి లేని అనాథలు కావున వారి యొక్క కుటుంబ పరిస్థితిని తెలుసుకొని కనకం మహా కుటుంబం సంక్షేమ సంఘము ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగినది.వీరికి సహాయాన్ని అందించడం పట్ల కనకం కుటుంబం సలహాదారులు కనకం కనకయ్య,కనకం కుమార్,సంక్షేమ సంఘం కమిటీ మెంబర్లు కనకం సమ్మయ్య,కనకం తిరుపతి, కనకం శంకర్ బాబు,కనకం శ్రీనివాస్,కనకం తిరుపతి, కనకం నరేష్,కనకం సుధాకర్,కనకం దేవస్వామి,కనకం విజయ్, మొదలగువారు కనకం కుటుంబం వ్యవస్థాపక అధ్యక్షులు కనకం రమణయ్య కు ధన్యవాదాలు తెలిపారు.



# నిత్యం కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి టైలర్

## అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

**టీ మీడియా, ఫిబ్రవరి 28, వనపర్తి బ్యూరో :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా దర్జీలు, నిరుద్యోగ టైలర్స్ అందరికీ శుభాకాంక్షలు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్. శుక్రవారం అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా 28 వ వార్డు వెంగల్ రావు కాలనీ లోని క్లాసిక్ టైలర్ వేణుగోపాలచారి, అలాగే రామాలయం వెనుక కీర్తి టైలర్ నరసింహ లకు ఐక్యవేదిక సభ్యులు, 27,28 వార్డు సభ్యులతో కలిపి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ పేద వారైన, నిరుద్యోగులైన, ప్రతినిత్యం కష్టపడే తత్వం ఉన్న వ్యక్తులు టైలర్ సోదరులదనీ, కష్టపడే వానికి కష్టాలు , అవినీతిపరులకు సుఖాలు అందుతున్న ఈ రోజుల్లో, కష్టపడే ప్రతి పనికి డబ్బున్న వాడు కార్పొరేట్ స్థానంలో పోటీ ఇస్తూ వారి కష్టాన్ని దోచుకుంటున్నారని, టైలర్స్ కు మంచి బట్ట ఇస్తే సరైన స్టిచ్చింగ్ తో బట్టలు కుడతారని, అదే రెడిమెడ్ షాపులలో బట్టలు తీసుకుంటే సైజులు సరిపోక, కుట్లు పోయి కలర్ పోయి తొందరగా పాడై పోయినా కూడా రంగుల ప్రపంచంలో రెడీమడ్ కు స్థానం ఇస్తున్నారని, ఎలా కాకుండా మన మధ్యలో ఉండే కష్టజీవులకు పనితనం కల్పించాలని ప్రభుత్వం కూడా వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు వెంకటేష్, టి.డి.పి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బి. సి నాయకులు గౌనికాడి యాదయ్య బి.ఆర్.ఎస్ నాయకుడు బొడ్డుపల్లి సతీష్, సూగూరు రాము, రామచంద్రయ్య, మైనార్టీ నాయకులు పాష, వార్డు సభ్యులు శివకుమార్, మారం శ్రీకృష్ణ, వెంకట్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, నిత్యానంద రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సుభాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నా భూమిని ఇతరులకు పట్టా చేశారు..

## - న్యాయం చేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు



**టీ మీడియా,ఫిబ్రవరి28, అచ్చంపేట:**రెవెన్యూ అధికారుల తప్పిదంతో నా పట్టా భూమిని ఇతరులకు పట్టా చేశారని తనకు న్యాయం చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం ఉప్పునుంతల మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి నా భూమిని నాకు తెలియకుండా ఇతరులకు పట్టా చేశారని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 114 లో గల 20 గుంటల భూమిని 2019లో నిర్మల అనే పేరుపైన అక్రమంగా పట్ట చేశారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా మార్పు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ వెంటనే స్పందించి విచారణ చేసి తన పేరు మీద పట్టా చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బద్రీనాథ్‌లో విరిగిపడ్డ మంచుచరియలు

## - 32మంది సేఫ్- మరో 25మంది?



**టీ మీడియా,ఫిబ్రవరి28,బద్రీనాథ్ :**ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో మంచుచరియలు విరిగిపడగా 25 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదంలో తొలుత 57 మంది బీఆర్ఓ సిబ్బంది చిక్కుకుపోయారు. వారిలో 32 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మిగిలిన వారిని కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. మంచు దట్టంగా కురుస్తుండటం వల్ల సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోందిబద్రీనాథ్ సమీపంలోని జాతీయ రహదారిపై భారీగా పేరుకుపోయిన మంచు మేటలను సరిహద్దు రహదారుల సంస్థ–బీఆర్ఓ సిబ్బంది తొలగిస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, బీఆర్‌వో బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.

**కార్మికులందరినీ కాపాడుతాం** : సీఎం ధామి "సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌తో పాటు ఆర్మీ కూడా రంగంలోకి దిగింది. త్వరలోనే కార్మికులందరినీ కాపాడుతాం" అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు.

# ట్రంప్‌కు షాకిచ్చిన కోర్టు



**టీ మీడియా,ఫిబ్రవరి28, ఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి దూకుడుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు విషయంలో మాత్రం ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ ఆదేశాలు జారీ చేశారు. పర్సనల్ మేనేజ్‌మెంట్ కార్యాలయానికి అలాంటి అధికారాలు లేవని ఈ సందర్భంగా న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఫెడరల్ ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని తీర్పు వెల్లడించారు.అమెరికా ప్రభుత్వానికి చెందిన పలు ఫెడరల్ ఏజెన్సీల్లో దాదాపు 2 లక్షల మంది ఫెడరల్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో చాలా మందిని విధుల నుంచి తొలగించాలని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ నిర్ణయించింది. దీన్ని అధ్యక్షుడు ట్రంప్ కూడా సమర్థించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిర్ణయంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.ఈ క్రమంలో అమెరికాలో ఫెడరల్ ఏజెన్సీల్లో ఉద్యోగులను తొలగించాలన్న ప్రభుత్వ చట్టవిరుద్ధమైన ఆదేశాలను సవాల్ చేస్తూ పలు కార్మిక యూనియన్లు, న్యాయవాద సంఘాలు కోర్టును ఆశ్రయించాయి. దీనిపై తాజాగా యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు.



# పుణె రేప్ కేస్ నిందితుడి అరెస్ట్

## చెరకు తోటలో దాక్కోగా పట్టుకున్న పోలీసులు

**టీ మీడియా,ఫిబ్రవరి28, పుణె :**లో అత్యంత రద్దీగా ఉండే బస్ స్టాప్‌లో ఆగి ఉన్న బస్సులో యువతిపై అత్యాచారానికి పాల్పడ్డ నిందితుడు 37 ఏళ్ల దత్తాత్రే రామ్‌దాస్ గడేను అరెస్టు చేసిన తీరు సినిమాను తలపించింది. ఘటన జరిగి 75 గంటలైనా, వందల మంది పోలీసులు గాలిస్తున్నా దొరకని దత్తాత్రేను ఆకలి, దాహార్తి పట్టించాయి. బంధువుల ఇంటికి వెళ్లి నీరు, అన్నం కావాలని దత్తాత్రే అడగ్గా వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు విడుదల చేసిన ఫొటోను వార్తల్లో చూసి దత్తాత్రేనే నిందితుడు అని బంధువులు తెలుసుకున్నారు.

**13 బృందాలు- 100 మంది పోలీసులు**

మంగళవారం ఉదయం యువతిపై అత్యాచారం చేసిన తర్వాత నిందితుడు తప్పించుకుని తన స్వగ్రామం శిరూర్‌కు వెళ్లిపోయాడు. దత్తాత్రే అక్కడే ఉన్నాడని అనుమానించిన పోలీసులు శిరూర్‌కు చేరుకుని పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. 13 బృందాల్లోని దాదాపు 100 మంది పోలీసులు, స్నిఫర్ డాగ్ స్క్వాడ్ టీంలు ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. చెరకు తోటల్లో నక్కాడన్న అనుమానంతో తోటలను డ్రోన్లు, జాగిలాలతో జల్లడె పట్టారు. అయితే నిందితుడు దొరకలేదు. రాత్రి పదిన్నర గంటల సమయంలో నిందితుడు తన బంధువు ఇంటికి వెళ్లాడు. అక్కడ మంచినీరు, అన్నం అడగ్గా, వారు ఒక బాటిల్‌లో నీరు తెచ్చి ఇచ్చారు.

**చెరకు తోట వద్దకు పరుగులు తీసిన జాగిలాలు**

నిందితుడు కూడా తాను ఒక పెద్ద తప్పు చేశానని, పోలీసులకు లొంగిపోవాలని అనుకుంటున్నట్లు వారికి చెప్పినట్లు సమాచారం. బంధువులు ఇచ్చిన సమాచారంతో అక్కడకు వెళ్లే లోపే దత్తాత్రే తప్పించుకున్నాడు. నిందితుడి చొక్కాను గుర్తించిన పోలీసులు దాన్ని జాగిలాలకు వాసన చూపించారు. అవి దగ్గర్లో ఉన్న చెరకు తోట వద్దకు పరుగులు తీశాయి. అక్కడ దత్తాత్రే దొరికిపోయాడు. రాత్రి 2 గంటలకు అతడిని పుణెకు తీసుకొచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు.

విచారణలో నిందితుడి గురించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు నేర స్వభావం కలవాడని, పలు చోరీలకు పాల్పడ్డాడని పోలీసులు పేర్కొన్నారు. ట్యాక్సీ నడుపుతూ నగలతో కనిపించిన వృద్ధులను నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి దోపిడీలు చేసేవాడని చెప్పారు. 2019లో ఓ నేరం చేసి జైలు శిక్ష అనుభవించి బెయిల్‌పై అతడు బయట ఉన్నట్లు తెలిపారు. యువతిపై అత్యాచారానికి ముందు నిందితుడు ఇన్‌షర్ట్ వేసుకొని చాలా నీట్‌గా రెడీ అయ్యాడు. ఆమెకు పోలీసుగా పరిచయం చేసుకొని, అక్క అని పిలుస్తూ నమ్మించాడు. యువతి గ్రామానికి వెళ్లే బస్సు వేరే చోట ఆగి ఉందని చెప్పాడు. ఎవరూ లేని ఆ బస్సులోకి ఎక్కేందుకు యువతి సందేహించినా ప్రయాణికులు అంతా నిద్రపోయారని నమ్మబలికాడు. బస్సులోకి ఎక్కగానే తలుపులు మూసి లైంగికదాడికి పాల్పడ్డాడు.



# అగ్నిప్రమాదం, ముగ్గురి మృతి

## - చిన్నారులను రక్షించిన స్థానికులు

**టీ మీడియా,ఫిబ్రవరి28, నార్సింగి :** రంగారెడ్డి జిల్లాలోని నార్సింగి మండలం పుప్పాలగూడలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. 2 అంతస్తుల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు చెలరేగి దట్టమైన పొగ వ్యాపించడంతో ఊపిరాడక ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. తొలుత భవనంలో మంటలు చెలరేగిన సమాచారమందుకున్న లంగర్ హౌస్ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదంలో ముగ్గురి మృతి : మొదటి ఫ్లోర్‌లోని ఓ గదిలో చిక్కుకున్న 2 మహిళలు, ఓ చిన్నారిని స్ట్రెచర్‌పై బయటకు తీసుకొచ్చారు. అపస్మారక స్థితిలో ఉన్నవారిని హాస్పిటల్‌కు తరలించారు. అయితే, వారి ఆరోగ్య పరిస్థితి విషమించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లుగా సమాచారం. ఈ ప్రమాదంలో మృతులను సిజిరా(7), సహానా(40), జమీలా(70)గా గుర్తించారు. అయితే, ఘటన ఎలా జరిగింది మంటలు ఎందుకు వ్యాపించాయనే విషయాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదం నుంచి మరో 5 మందిని కాపాడారు. భవనంలో 3 గ్యాస్ సిలిండర్ల పేలుడుతో ప్రమాద తీవ్రత పెరిగింది.శుక్రవారం సాయంత్రం 5.45 గంటల ప్రాంతంలో, నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుప్పల్ గూడలోని పాషా కాలనీలోని మిస్టర్ ఉస్మాన్ అనే వ్యక్తి ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. ఆయన తన ఇంట్లో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని కిరాణా దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణం కావచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నాం"- చింతమనేని శ్రీనివాస్, రాజేంద్రనగర్ డీసీపీ మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది ఈ సాయంత్రం దాదాపు 5.30గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లుగా తమకు ఫోన్‌కాల్ వచ్చిందని అగ్నిమాపక అధికారి ఒకరు తెలిపారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లోని మంటలను అదుపు చేస్తున్నామని వివరించారు. పైన ఐదుగురు చిక్కుకున్నట్లుగా చెప్పడంతో నిచ్చెన వేసి డోర్‌లు పగలగొట్టి లోపలకు ప్రవేశించినట్లుగా వివరించారు. అక్కడ ఓ పాప, ఇద్దరు మహిళలు అపస్మారక స్థితిలో ఉండటంలో వారిని స్ట్రెచర్‌పై తీసుకొచ్చి అంబులెన్స్‌లో తరలించినట్లుగా తెలిపారు.



# యువకుడు ఆత్మహత్య.

## - రూ.4లక్షల అప్పు

**టీ మీడియా,ఫిబ్రవరి28,తంగళ్ళపల్లి:**ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, తెలిపిన వివరాల ప్రకారం%%% మండలంలోని కెసిఆర్ కాలనీకి చెందిన కరిక ప్రవీణ్ (30) 12 సంవత్సరాల క్రితం సిరిసిల్ల పట్టణానికి చెందిన గాయత్రి అనే యువతిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరిద్దరికీ గౌతమ్(6) నికిత(4) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెయింటర్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గతంలో సిరిసిల్ల పట్టణంలో నివాసం ఉన్నప్పుడు నాలుగు సంవత్సరాల క్రితం కిరాణా షాప్ నిర్వహిస్తూ షాప్ కాస్త దివాలా కావడంతో రూ.4 లక్షల వరకు అప్పు అయ్యిందని మృతిని భార్య గాయత్రి పేర్కొంది. అప్పటినుండి పలుచోట్ల రోజువారి కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని ఆమె తెలిపింది. నిత్యం అప్పులు బాగా అయ్యాయని అప్పులు ఎలా తీర్చేదని మనస్థాపానికి గురయ్యావాడని భార్య గాయత్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. శివరాత్రి పండుగ ఉండడంతో రెండు రోజుల క్రితం తల్లి గారి ఇంటికి వెళ్లడంతో శుక్రవారం ఇంటికి రమ్మని నా భర్త ఫోన్ చేశాడని భార్య తెలిపింది. శనివారం రోజు ఇంటికి తిరిగి వస్తానని చెప్పినట్లు తెలిపింది. ఇంతలో ఇంటికి తిరిగి వచ్చిన కొడుకును చూసిన తల్లి ఆరు బయటకు వెళ్లడం గమనించిన ప్రవీణ్ ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. బయట నుంచి వచ్చిన తల్లి చూసేసరికి తన కొడుకు విగత జీవిగా కనిపించగా చుట్టుపక్కల వాళ్ళు వచ్చి పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# నేషనల్ సైన్స్ డే సంబరాలు..




**టీ మీడియా,ఫిబ్రవరి28, ఉప్పునుంతల:**నేషనల్ సైన్స్ డే ని పురస్కరించుకొని శుక్రవారం యుపిఎస్ గువ్వలోనిపల్లి పాఠశాలలో విద్యార్థులచే కొన్ని చిన్న చిన్న సైన్స్ ప్రయోగాలు గ్రహాలు, గాలి ఒత్తిడి, పర్యావరణ కాలుష్యం, చెట్లు ఉపయోగాలు, వివిధ రకాల మట్టి, వివిధ రకాల వేర్లు, అద్దంలో ప్రతిబింబాన్ని పెద్దగా చూడడం వంటి ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో విద్యార్థులందరూ కూడా ఎంతో అసక్తితో పాల్గొనడం జరిగిందని కొన్ని చిన్న చిన్న సైన్సు ప్రయోగాలు పిల్లలే తయారు చేసి వాటి ఉపయోగాలను వివరించడం మంచి పరిణామం అని ప్రధానోపాధ్యాయులు ఎల్ చందు నాయక్ వివరించారు. కార్యక్రమంలో చైతన్య టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న చైతన్య టీచర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. నేషనల్ సైన్స్ డే ని పురస్కరించుకొని శుక్రవారం యుపిఎస్ గువ్వలోనిపల్లి పాఠశాలలో విద్యార్థులచే కొన్ని చిన్న చిన్న సైన్స్ ప్రయోగాలు గ్రహాలు, గాలి ఒత్తిడి, పర్యావరణ కాలుష్యం, చెట్లు ఉపయోగాలు, వివిధ రకాల మట్టి, వివిధ రకాల వేర్లు, అద్దంలో ప్రతిబింబాన్ని పెద్దగా చూడడం వంటి ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో విద్యార్థులందరూ కూడా ఎంతో అసక్తితో పాల్గొనడం జరిగిందని కొన్ని చిన్న చిన్న సైన్సు ప్రయోగాలు పిల్లలే తయారు చేసి వాటి ఉపయోగాలను వివరించడం మంచి పరిణామం అని ప్రధానోపాధ్యాయులు ఎల్ చందు నాయక్ వివరించారు. కార్యక్రమంలో చైతన్య టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న చైతన్య టీచర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడీ

## -సహించేదిలేదన్నఎమ్మెల్సీకవిత



**టి మీడియా,ఫిబ్రవరి28, నాగర్ కర్నూలు :** నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు గురువారం రాత్రి వీరంగం సృష్టించారు. మండలంలోని సాతా పూర్‌లో ఫ్లెక్సీలు కడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికిపాల్పడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత శుక్రవారం కొల్లాపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి మండలంలోని సాతా పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పా టుచేస్తున్నారు. ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు అనుచరులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో బీఆర్ఎస్ నాయకుడు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుజ్జల పర మేశ్‌పై దాడికి పల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన అతడిని దవాఖానకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం గురువారం రాత్రి డిశ్చార్జ్ అయ్యారు.పరమేశ్‌ను ఈరోజు ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరిం చారు. దాడి సమయంలో పోలీసులు అక్కడే ఉన్నప్ప టికీ చోద్యం చూస్తూ ఉండి పోయారని ఆరోపించారు.

# ఇద్దరు కుమార్తెలతో సహా మహిళ రైలు కిందపడి ఆత్మహత్య



**టి మీడియా,ఫిబ్రవరి 28,కొట్టయాం :** ఇద్దరు కుమార్తెలతో సహా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న మహిళ కేరళలోని కొట్టాయంకు చెందిన షైనీ కురియాకోజ్(42) అనే మహిళ తన ఇద్దరు కుమార్తెలతో కలిసి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. భర్త వేధింపుల కారణంగా ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు షైనీ తండ్రి ఆరోపిస్తున్నారు. గతంలో షైనీ తన భర్త నోబీ లూకోజ్‌పై గృహహింస కేసులు పెట్టిందన్నారు. శుక్రవారం ఎట్టుమనూర్‌లోని మణక్కపాడు రైల్వే ట్రాక్ వద్ద షైనీ తన కుమార్తెలు ఇవానా (10), అలీనా (11)తో కలిసి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.



# ప్రశాంతంగా రంజాన్ :కలెక్టర్

**టి మీడియా,ఫిబ్రవరి 28, పెద్దపల్లి బ్యూరో :** రంజాన్ మాసం ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు వేణు, అరుణశ్రీలతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, డిసిఎస్ఓ రాజేందర్, డిపిఓ వీరబుచ్చయ్య, ఏసీపి కృష్ణ పాల్గొన్నారు.